# లోబడుట - దుష్టత్వమును ఎదిరించుట

యాకోబు 4:7 "కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి,
అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును"

1. **అనుదినము దేవునికి విన్నపించుట**

   లోబడు ప్రార్థన : "పరలోకపు తండ్రి నా శరీరమును, నా ఆలోచనలను, నా తలంపులను, నా మనస్సును మీకప్పగించుచున్నాను. ఏసుక్రీస్తు నామములో మిమ్ములను నాజీవితములోకి ఆహ్వానిస్తున్నాను"

2. **దేవుడిచ్చు కవచమును ధరించుకొనుడి**

   దేవుని కవచమును ధరించుటకు ప్రార్థన : "దేవా నాకు సర్వాంగ కవచము, నడుముకు సత్యమను దట్టి, నీతియను మైమరువు, పాదములకు సమాధాన సువార్త వలనైన సిద్ధమనస్సునుజోడు, విశ్వాసమనుడాలు, రక్షణయను శిరస్త్రాణము, వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుటకు అనుగ్రహించుము"

3. **సాతానును కట్టివేయుట**

   కట్టివేయుట మరియు విడిపించుటయొక్క వివరణ: "సాతానా, నిన్ను నేను కట్టేస్తున్నాను. నా శరీరమును, తలంపులను, మనస్సును నీవు స్వాధీన పరచుకోలేవు. ఏసుక్రీస్తు నామములో ప్రతి బంధకముల నుండి కట్టులనుండి విడుదల పొందుచున్నాను".

4. **నీవు సాతానుకు స్థలమిచ్చినట్లయితే నీ పాపములు ఒప్పుకొని విడిచిపెట్టుము.**

   ఒప్పుకోలు ప్రార్థన : "తండ్రీ ఏసుక్రీస్తు నామములో నేను మీయొద్దకు వచ్చుచునాన్నాను. ......అపవిత్రాత్మలకు నేను స్థలమిచ్చియున్నాను. అవి మీలోనుండి వచ్చినవికావు. అవి నా జీవితములో వుండుటకు నాకిష్టములేదు. నాపాపములు ఒప్పుకొని నాజీవితమును మీకు సమర్పించుకుంటున్నాను.

   నా జీవితములోకి నేనురానిచ్చిన అపవిత్రాత్మలన్నిటిని బట్టి నన్ను క్షమించుము. ఏసుక్రీస్తు నామములో నన్ను క్షమిస్తున్నందుకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము".

5. **గద్ధించు, ఆటంకపరచు సాతానుతో మాట్లాడుట:**

   ప్రకటన : ............ అపవిత్రాత్మలూ! ఏసుక్రీస్తు నామములో మీపైన నేను అదికారము పొందియున్నాను. నన్ను నేను దేవునికి సమర్పించుకున్నాను, నీవిక వుండలేవు. ఇప్పుడే నాశరీరము నామనస్సులో నీవు వుండవు. నీ కట్టులన్నిటినుండి విడుదల పొందియున్నాను. ఇప్పుడే నీవు నరకములోక పోవుటకు ఏసుక్రీస్తు నామములో నిన్ను గద్దించి ఆజ్ఞాపించుచున్నాను.

6. **పరిశుద్ధాత్ముడు: నీ జీవితములోనికి ప్రవేశించుటకు ప్రార్థించి ఆహ్వానించుము.**

   సమర్పణప్రార్థన : "పరలోకపు తండ్రి కడుగబడిన నా జీవితమంతటిని మీ పరిశుద్ధత్మతో నింపి మీ స్వాధీనములో వుంచుమని ఏసుక్రీస్తు నామములో అడుగుచున్నాను తండ్రి".

## నేను క్రీస్తును అంగీకరించితిని :

| | | |
|---|---|---|
| యోహాను 1:12 | - | నేను దేవుని బిడ్డను |
| యోహాను 15:15 | - | నేను క్రీస్తు స్నేహితుడను |
| రోమా 5:1 | - | నేను నీతిమంతముగా తీర్చబడితిని |
| 1 కొరింథి 6:17 | - | నేను ప్రభువుతో కలిసికొనియున్నాను. ఆయనతో ఏకాత్మయైయున్నాను |
| 1 కొరింథి 6:19,20 | - | నేను విలువపెట్టి కొనబడియున్నాను. నేను దేవుని సొత్తు |
| 1 కొరింథి 12:27 | - | నేను క్రీస్తు శరీరములో అవయవమైయున్నాను. |
| ఎఫెసీ 1:1 | - | నేను అపొస్థలుడను |
| ఎఫెసీ 1:5 | - | దేవుని బిడ్డగా స్వీకరించబడియున్నాను |
| ఎఫెసీ 2:18 | - | పరిశుద్ధాత్మ ద్వారా దేవుని సన్నిధికి చేరగలిగియున్నాను. |
| కొలస్సి 1:14 | - | నా పాపములన్నియు క్షమించబడి, విమోచింపబడియున్నాను. |

## నేను బద్ధపరచబడియున్నాను :

| | | |
|---|---|---|
| రోమా 8:1,2 | - | నాకు ఏశిక్షావిధియు లేదు |
| రోమా 8:28 | - | నాకు సమస్తము సమకూడి జరుగును. |
| రోమా 8:31 | - | విరోధియొక్క శిక్షావిధినుండి నాకు విడుదల |
| రోమా 8:35 | - | నేను క్రీస్తు ప్రేమనుండి ఎడబాయను |
| 2 కొరింథి 1:20-22 | - | నాకు ఆయన ముద్రవేసి ఆత్మ అను సంచకరువును అనుగ్రహించియున్నాడు. |
| కొలస్సి 3:3 | - | నేను క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నాను. |
| ఫిలిప్పి 1:6 | - | నాలో ఏసుక్రీస్తు సత్క్రియను అరంభించి యున్నాడని రూఢిగా నమ్ముచున్నాను. |
| ఫిలిప్పి 3:20 | - | నా పౌరస్థితి పరలోకమందున్నది. |
| 2 తిమోతి 1:7 | - | నాకు దేవుడు శక్తియు, ప్రేమయు, ఇంద్రియ నిగ్రహముగల ఆత్మనే ఇచ్చెను గాని పిరికితనము గల ఆత్మనియ్యలేదు. |
| హెబ్రీ 4:16 | - | నేను సమయోచితమైన సహాయము కొరకు కృపపొందునట్లు కనికరింపబడియున్నాను. |
| 1 యోహాను 5:18 | - | నేను దేవునిమూలముగా పుట్టినవాడను దుష్టుడు నన్ను ముట్టడు. |

## నేను ప్రాముఖ్యత కలిగియున్నాను :

| | | |
|---|---|---|
| మత్తయి 5:13,14 | - | నేను లోకమునకు ఉప్పు మరియు వెలుగునైయున్నాను. |
| యోహాను 15:1,5 | - | నేను నిజమైన ద్రాక్షావల్లిని ఆయనలో నిలిచియున్నాను. |
| యోహాను 15:16 | - | నేను ఫలించుటకు ఆయన నన్ను ఏర్పరచుకొనియున్నాడు. |
| అపొస్తలు 1:8 | - | భూదిగంతముల వరకు నేను యేసుక్రీస్తు సాక్షినైయున్నాను. |
| 1 కొరింథి 3:16 | - | నేను దేవుని ఆలయమై యున్నాను |
| 2 కొరింథి 6:1 | - | నేను ఆయనతోడి పనివానినైయున్నాను. |
| ఎఫెసీ 2:6 | - | నేను పరలోకమందు క్రీస్తుతూకూడ కూర్చుండెదను. |
| ఎఫెసీ 3:12 | - | నాకు దేవునియందలి విశ్వాసము చేత ధైర్యమును నిర్భయమైన ప్రవేశమును కలిగియున్నవి. |
| ఫిలిప్పీ 4:13 | - | నన్ను బలపరచువానియందే నేను సమస్తము చేయగలను. |